విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 31 అక్టోబర్ 2024 8 పేజీలు

సమన్వయంతో అభివృద్ధి చేద్దాం

- జిల్లా అభివృద్ధి కీలకం
- ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదు
- వెలిగొండ, దొనకొండకు అధిక ప్రాధాన్యం
- విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
- సాగు, తాగునీటికి శాశ్వత పరిష్కారం
- వెనుకబడ్డ జిల్లాకు.. కేంద్ర సహకారం
- ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా అభివృద్ధిలో నాయకులు అందరం సమన్వయంతో ముందుకెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా వెనుకబాటుతనం దురదృష్టమని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ప్రకాశం జిల్లాను కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాగా ప్రకటించిందని, ఈకారణంగా కేంద్రసహకారం కూడా జిల్లాకు అందబోతున్నదన్నారు. బుధవారం ఒంగోలులోని ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కూటమీ నేతలు సమావేశం జిల్లా అభివృద్ధి రాజకీయాలపై చర్చించారు. ఈఐదేళ్ళ కూటమి ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాలో దొనకొండ పారిశ్రామిక వాడకు, వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఒంగోలు పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు జిల్లా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఇన్‌చార్జి మంత్రిగా తొలిసారి జిల్లాకు వచ్చిన ఆనంకు స్వాగతం పలికారు. అనుభవజ్ఞుడైన ఆనం ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

- మిగతా 2 లో

నాలుగు లక్షల స్మార్ట్ మీటర్లు

విశాలాంధ్ర-కొండపి : విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్ వినియోగానికి సంబంధించి అదాని గ్రూప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 4 లక్షల పైగా విద్యుత్తు మీటర్లను స్మార్ట్ మీటర్లుగా మారుస్తున్నట్లు అదానీ గ్రూప్ ప్రతినిధి బి.శ్యాం ప్రసాద్ తెలిపారు. కొండపి మండలంలో బుధవారం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయటాన్ని మండల విద్యుత్ శాఖ అధికారి కుంచాల కోటయ్యతో కలిసి బి.శ్యాంప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఉన్న విద్యుత్ మీటర్లను స్మార్ట్ మీటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు వాణిజ్య సముదాయాలకు సంబంధించి స్మార్ట్ మీటర్లను బిగించినట్లు తెలిపారు. అదేవిధంగా గృహాలకు సంబంధించి సైతం స్మార్ట్ మీటర్లను బిగిస్తామని తెలిపారు. ఇప్పటివరకు విద్యుత్తు వినియోగించుకున్న తరువాత బిల్లు చెల్లిస్తుండగా ఇకమీదట ముందుగానే బిల్లు చెల్లించి విద్యుత్తు వాడుకోవాల్సి వస్తుందని సూచించారు. వ్యవసాయనికి సంబంధించి ఉన్న విద్యుత్ మీటర్లకు ఇది వర్తించదని తెలిపారు. పోస్ట్ పెయిడ్ నుండి వినియోగదారులను ప్రీపెయిడ్ కస్టమర్లుగా మారుస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి కే కోటయ్య తెలిపారు.

'కారుమంచి'లో విషాదం

- మూసి నది దాటుతూ ఇద్దరు మృతి
- రెండు కుటుంబాల్లో విషాదం

విశాలాంధ్ర - టంగుటూరు : మూసి నది దాటుతూ ఇద్దరు పశువుల కాపరులు మృతిచెందిన సంఘటన కారుమంచి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. దీంతో కారుమంచి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులలో ఒక మహిళ ఉండగా, ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఒక బాబు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కారుమంచి గ్రామానికి చెందిన మల్లవరపు సుబ్బారెడ్డి (57), గడియం ఆదిలక్ష్మి (35) కుటుంబ పోషణ నిమిత్తం పశు పోషణ చేస్తూ ఉంటారు. రోజు వారీ గానే మంగళవారం పశువులను మేపుకోవడానికి వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో వారి ఇరువురికి చెందిన పశు వులు కారుమంచిలో ఉన్న మూసి దాటి అవతలకు వెళ్లాయి. వాటిని తిరిగి తీసుకొచ్చే క్రమంలో వారి ఇరువురు ముసి దాటే ప్రయత్నంలో ముసి మధ్యలో ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వారి ఇరువురు కొట్టుకుపోయారు. అయితే సాయంత్రం అయినప్పటికీ వారిరువురూ తిరిగి ఇళ్లకు చేరుకోకపోవడంతో పశువులు సైతం కనిపించకపోవడంతో ఇరు కుటుంబ సభ్యులు పరిసర ప్రాంత పంట పొలాలలో అర్ధరాత్రి వరకు గాలించారు. బుధవారం ఉదయాన్నే మూసి వద్ద వారిరువురి చెప్పులు ఉన్నాయి, వారికి చెందిన పశువులు కూడా

- మిగతా 2 లో

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి సహకరించాలి

- కంపెనీ, ఏజెన్సీలు సమన్వయంతో ఉండాలి
- ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు
- ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గ్యాస్ పంపిణీదారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేయుటకు ఈనెల 31వ తేదీ నుండి శ్రీకారం చుట్టనుందన్నారు. జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీ లు ఉండగా, 6,82,437 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ పథకం కింద ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు, బియ్యపు కార్డు, ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని, ఈ పథకము దీపావళి పండుగ పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ నుండి ప్రారంభమ వుతుందన్నారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా మొదట చెల్లించవలసి ఉంటుందని, ఆ తరువాత అర్హులైన లబ్ధిదారులకు వారు గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన పైకం మొత్తము తిరిగి 2 రోజులలో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయబడుతుందన్నారు. ఈ పథకం కింద మొదటి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ నుండి వచ్చే 2025 సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు వారి గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. ఆ విధంగా వారికి గ్యాస్ బుకింగ్ చేసుకోవడానికి 5 నెలలపాటు సమయం ఉంటుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్లు బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లో లబ్ధిదారులకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించాలని, 5 నెలల సమయం ఉంటుందని వివరించాలన్నారు. ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరిచి పంపాలన్నారు. ఏమైనా అభ్యంతరాలు గాని,సూచనలు గాని, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకమును లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న లబ్ధిదారుల్లో ఇంకా ఈకేవైసి చేసుకోనని వారుంటే వెంటనే ఈకేవైసి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీమతి పద్మశ్రీ, ఐఓసిఎల్ నోడల్ అధికారి భాస్కర్ రావు, ఐఓసీ, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

కార్యకర్తలకు టీడీపీ సభ్యత్వ నమోదు భరోసా

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకుంటే వారికి భరోసా పార్టీ కల్పిస్తుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కోరారు. బుధవారం మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్తల సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కార్యకర్తలకు పార్టీ సభ్యతము ముఖ్యమని వారికి భరోసా కల్పించేందుకు ఈ యొక్క సభ్యత్వం ఏర్పాటు చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్యకర్తలు నష్టపోకుండా పార్టీకి కార్యకర్తలే మూలమని వారు ఉంటేనే పార్టీ ఉంటుందని ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో గుడిపాటిపల్లి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బిర్యానీ హోటల్‌ను ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైనతర్లుపాడులో సురేష్ బిర్యాని హోటల్‌ను మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ నేడుయువత ఉన్నత చదువులు చదువుకొని ఉపాధి లేక చిరు వ్యాపారాల్లో భాగంగా యువకుడైన ముప్వ సురేష్ బిర్యానీ హొటల్ ను ఏర్పాటు చేసుకుని, ఇంకా కొంతమందికి హొటల్లో పనులు కల్పించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించుకోవడం చాలా ఉత్తమమైన సంస్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్ తో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు. నాయకులు బెల్లంకొండ రామకృష్ణ, హొటల్ యజమానిముప్వ సురేష్, డి రామి రెడ్డి, కే,సునీల్, మహేష్, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య సహాయకులకు సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-పుల్లచెరువు : పశువైద్య కేంద్రంలో పశువైద్య సహాయకులకు బుధవారం నాగూర్ మీరా రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌లో ప్రధానంగా పశు గణన ను సమర్థవంతంగా నిర్వహించవలసిందిగా ఆదేశించడమైనది. గొర్రెలు, మేకలకు ఇస్తున్నటువంటి డెవర్మింగ్ (నట్టల మందు) మందును ప్రతి గ్రామంలో ఉన్నటువంటి జీవాలకు తాగించ వలసిందిగా ఆదేశించడమైనది మరియు ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేయవలసిందిగా ఆదేశించడమైనది.

అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

- మాజీమంత్రి శిద్దా

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. చికటిని పార్రద్రోలి వెలుగులు అందించే దీపావళి. కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి పండగ, ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని, మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

దామచర్ల సత్య

విశాలాంధ్ర-కొండపి : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపి నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతో షంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అన్నారు.

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : దీపావళి పండుగ సందర్భంగా దర్శి నియోజకవర్గం ప్రజలకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల చీకట్లు చీల్చుకుంటూ కొత్త వెలుగుల్లోకి అడుగు పెడుతు కొత్త నాయకత్వంలో, కొత్తలక్ష్యాలతో అభివృద్ధిబాటలో రాష్ట్రం ముందుకు సాగుతున్న తరుణంలో వస్తున్న ఈ దీపావళి పండుగ ప్రజలందరీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాలు తేవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చల్లని, సమర్థ పాలనలో రాష్ట్రంలోని ప్రతి లోగిలి కొత్తవెలుగులు, సంతోషాలతో నిండాలని ఆ భగవంతుడుని మనస్పూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. బుధవారం ఈ మేరకు దీపావళి శుభాకాంక్షల సందేశం విడుదల చేసిన ఆమె ప్రజలందరు సంతోషాలతో భద్రంగా దీపావళి వేడుకలు చేసుకోవాలని అన్నారు.

ఎంపీపీ గాయం సావిత్రి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ మరియు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల ఎంపీపీ గాయం సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగులు అందించే దీపావళి కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి..పండగ, ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని,మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సావిత్రి తెలిపారు.

సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ప్రజలకు కార్యకర్తలకు అధికారులకు టిడిపి పార్టీ అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కే అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి జీవితాలలో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మంచి జరగాలన్నారు.

ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ మరియు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ చికటిని ప్రారద్రోలి వెలుగులు అందించే దీపావళి కష్టనష్టాలను అధిగమించి అందరిలో ఆనందం నింపే పండుగ దీపావళి..పండగ, ప్రతి లోగిలిలో ఈ దీపావళి పండుగ వెలుగు కాంతులు నింపాలని,మీ కుటుంబాలు ఆనందంతో పండుగ జరుపుకోవాలని, మీ అందరి జీవితాలలో ఉజ్వల వెలుగులు వుండాలని ఆకాంక్షిస్తు అందరికి దీపావళికి పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.

వాసవి విద్యానికేతన్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక వాసవి విద్యానికేతన్ నందు ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కె రంగయ్య, ఏఓ కె రంజిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. సత్యభామ నరకాసురుణ్ణి వధించిన సందర్భంగా చెడుపై మంచి గెలిచిన సందర్భంగా మరియు కీడు అనే చీకటిని పారద్రోలి మంచి అనే వెలుగు విరజిమ్మే కాంతులతో దీపావళి జరుపుకుంటామని రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే కాకరొత్తులు కాల్చించి బాణాసంచాతో దీపాలతో అంగరంగ వైభవంగా పూజచేసి ప్రతి విద్యార్థినీ విద్యార్థులతో బాణాసంచా కాల్చించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరూ ఆనందంగా ముందస్తు దీపావళిని జరుపుకున్నారు.

ఎన్టీఆర్ వీ.ఎస్.టి జిల్లా కోఆర్డినేటర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : డాక్టర్ ఎన్.టి.ఆర్ వి.ఎస్.టి జిల్లా కోఆర్డినేటర్‌గా పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె.సురేష్ కుమార్ తెలిపారు. ఎంబిబిఎస్ అర్హత కలిగి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ఐదు సంవత్సరములు రెగ్యులర్ సర్వీస్ పూర్తి చేసి ఉండాలని చెప్పారు. ఎటువంటి చార్జెస్ పెండింగ్ ఉండకుండా ఉండాలని, 45 సంవత్సరముల కంటె తక్కువ వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థి డాక్టర్ ఎన్టీఆర్ వి.ఎస్.టి జిల్లా కోఆర్డినేటర్ గా, ఫారిన్ సర్వీసెస్‌గా పనిచెయ్యాలని తెలిపారు. నవంబర్ 7 లోపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కురిచేడు : బోధనంపాడు రైతు సేవ కేంద్రం పరిధిలో నమశ్శివాయపురము, పెద్దవరం రైతు సేవ కేంద్ర పరిధిలో పెద్దవరం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్యక్షుడు నిర్వహించారు. ముందుగా రైతులు పొలాలు పరిశీలించి తదుపరి గ్రామసభలు నిర్వహించి పంటలలో పరిశీలించిన పురుగులు, తెగులు నివారణకు సంబంధించిన సమాచారమును రైతులకు తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధి చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా కూటమి నాయకులను సమన్వయం చేసేందుకు, జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు తాను వచ్చినట్లు తెలిపారు. కూటమిలో భాగస్వాములయిన బిజెపి, జనసేన నాయకులతో కలిపి రెండుగంటల పాటు వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. నవంబర్ నాల్గవతేదీన డిడిఆర్‌సి సమావేశం నిర్వహించనున్నామని, ఈసమావేశంలో వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులతో చర్చించి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లాలో వెనుకబాటు తనం దురదృష్టం అన్నారు. గతంలో కొంత ప్రయత్నం జరిగినా చేపట్టవలసిన పనులు అనేకం ఉన్నాయన్నారు వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు కూడా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇరిగేషన్ మంత్రి స్వయంగా సందర్శించి వెలుగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు రూపొందించడం ముదావహం అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీరు, సాగునీరు సమస్యలు తొలగించగలిగితే జిల్లా అభివృద్ధికి ఎటువంటి ఆటంకం ఉండదన్నారు. నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా ప్రకాశంజిల్లాలోని దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగాతీర్చిదిద్దడం ద్వారా యువతకు బోలెడన్ని అవకాశాలు లభిస్తాయన్నారు. రెండుగంటల పాటు జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో అనేక విషయాలు శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు తెలిపారని, వాటన్నింటినీ సమన్వయ పరిచి, అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈసమావేశంలో మంత్రి బాలవీరాంజనేయస్వామి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్,



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్‌కుమార్, మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం బోర్డు చైర్మన్ నూకసానిబాలాజీ, టిడిపి ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్‌బాబు, జనసేన నాయకులు రియాజ్, బిజెపి నాయకులు లంకాదినకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలున్నా కలిసిపోదాం :

అంతకుముందు మాగుంట కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశంలో బిజెపి,టిడిపి, జనసేన నాయకులతో ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనేక విషయాలపై చర్చించారు. చిన్నచిన్న సమస్యలు ఎదురు అవుతున్నా కలిసి పనిచేయాలని వారికి సూచించారు. బేధాభిప్రాయలు పక్కనబెట్టి జిల్లా అభివృద్ధి కృషి చేద్దామని కోరారు.

'కారుమంచి'లో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

మూసికి అవతల ఉన్నాయి మూసిలో ప్రమాదవశాత్తు పడి ఉండొచ్చని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు టంగుటూరు తహశీల్దార్ ఆంజనేయులు చేరుకొని స్థానికులతో మూసిలో గాలింపు చర్యలు చేపట్టగా గడియం ఆదిలక్ష్మి మృతదేహం లభ్యమయింది. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మరొక మృతదేహం గాలింపుకు గజ ఈతగాలను రంగంలోకి దించారు. సుమారు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మల్లవరపు సుబ్బారెడ్డి మృతదేహం లభ్యమయింది. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్మ్సు తరలించారు. రెండు కుటుంబాలలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో కారుమంచి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

దీపావళి శుభాకాంక్షలు

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : చీకటిపై వెలుగు, చెడుపై మంచి, విజయానికి ప్రతీక దీపావళి. చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు ను ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్ రెడ్డి తెలిపారు.

యారవ, బొల్లా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : చీకటిపై వెలుగు, చెడుపై మంచి, విజయానికి ప్రతీక దీపావళి. చీకటిని తరిమికొట్టి వెలుగులను నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు ను టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు తెలిపారు.

పువ్వాడి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : చీకటిపై వెలుగు, చెడుపై మంచి, విజయానికి ప్రతీక దీపావళి. చీకటిని తరిమికొట్టి వెలుగుల నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలును మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

దారపనేని చంద్రశేఖర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయని దారపనేని ఆకాంక్షించారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర- తాళ్లూరు : గ్రామ సభల ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలని రీ సర్వే డీటీ ప్రశాంత్ అన్నారు. శంకర నారాయణపురం రెవిన్యూ పరిధిలో రెవెన్యూ సమస్యల పరిష్కార నిమిత్తం బొద్దికూర పాడులో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. అందులో వివిధ సమస్యలపై రైతుల నుండి 24 వినతులు అందాయి. అందులో జాయింట్ సర్వే 11, భూ సర్వే లోపాలు 8, పట్టాదారు పాస్ పుస్తకాల నిమిత్తం ఐదు దరఖాస్తులు అందినట్లు చెప్పారు. విఆర్ శివా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

11న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గంలోని సిఎస్ పురం మండలంలో స్థానిక ఎస్సీ కాలనీ నల్లమడగల ఉప్పలపాడు పలు గ్రామాల్లో సిఎస్ పురం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బలబద్ర శీను మహజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు నేదరపల్లి బెంజిమెన్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దండోరా మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ నవంబర్ 11వ తేదీన సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలో జరగబోతుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి 1994లో పురుడు పోసుకున్న ఉద్యమాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లా గడ్డ మీదకు వర్గీకరణ విజయసారథిగా మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగ రాబోతున్న సందర్భంగా సిఎస్ పురం మండలంలోని పలు గ్రామాల్లో కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. మాదిగల ఉపకులాల బిడ్డలకు వందేళ్ళ బంగారు భవిష్యత్తుకు 30 ఏళ్ల 1994 2024 మధ్య మా పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన సంచల తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించి మొట్టమొదటిగా ఒంగోలు నగరానికి విచ్చేయుచున్న వర్గీకరణ పోరాట వీరుడుకు అపూర్వ జన స్వాగతం పలకటానికి ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్ సెంటర్ నుండి సాయంత్రం మూడు గంటలకు వేలాదిగా చేరుకోవాలని అక్కడ నుండి విజయోత్స ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ ఇల్లారి ప్రసాద్ మాదిగ సూరిబాబు చిన్నయ్య మాదిగ చంద్రశేఖర్ గురవయ్య పులి రాజశేఖర్ మామిడి విజయ్ బక్క దేవదానం పాల్గొన్నారు.

ఎరువులు దుకాణాల్లో తనిఖీ

విశాలాంధ్ర-కొమరోలు : దద్దవాడ గ్రామములోని ఎరువులు, పురుగు మందులు దుకాణాలలో మండల వ్యవ సాయాధికారి కె.రాజశ్రీ తనిఖీ నిర్వహించారు. ఎరువులు ఎంఆర్‌పి ధరలు కన్నా ఎక్కువ అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీలో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఇన్వాయిస్లు, లైసెన్స్‌లు, గోడౌన్‌లను పరిశీలించారు. దుకాణ యజమానులకు స్టాక్ బోర్డులలో స్టాక్ ఎప్పటికప్పుడు నమోదు చేయ వలెనని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వ వలెనని సూచించారు. కొత్త స్టాక్ వచ్చినప్పుడు మండల వ్యవసాయాధికారికి తెలియజేయాలని సూచించారు. ఎక్కడైనా బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్‌లు లేకుండా అమ్మకాలు జరిపిన యెడల చట్టపరమైన తప్పవన్నారు.

సెయింట్ మార్క్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సెయింట్ మార్క్స్ స్కూల్ నందు బుధవారం ముందస్తు దీపావళి వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలు నేటి విద్యార్థులకు తెలియజేయడం కోసం సెయింట్ మార్క్ స్కూల్ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. అతి ప్రాచీన భారత సనాతన ధర్మాన్ని కాపాడుతుందని, ధర్మక్షేత్ర రక్షితః అనే విధానాన్ని విద్యార్థులకు అలవాటు చేయడం కోసం సెయింట్ మార్క్ స్కూల్ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు, పెద్దలపట్ల గౌరవం, వినయ విధేయతలు, అలవాటు చేయటమే మా లక్ష్యమని విద్యార్థులంతా ఐకమత్యంగా ఉత్తమ గుణాలను అలవర్చుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారంమే మద్యం దుకాణాలు నిర్వహించాలని తాళ్లూరు ఎస్సై మల్లిఖార్జున రావు అన్నారు. ఎక్కడైనా సరే బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. మండలంలోని పలు బడ్డి దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు. నియమ నిబంధనల ప్రకారం అమ్ముకోవాలని, నిషేధిత వస్తువులను కూడ అమ్మకూడదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలకు తీసుకుంటామని హెచ్చరించారు.

గుజ్జుల సరళాదేవి నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలి

- సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-పామూరు : సి.ఎస్.పురం రోడ్డులో గల గుజ్జుల సరళా దేవి నగర్‌లో రోడ్లు మంచినీరు మొదలగు మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ డిమాండ్ చేశారు. బుధవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి జివి అరవింద రెడ్డికి అందజేశారు. మౌలాలి, ప్రభాకర్‌లు మాట్లాడుతూ వర్షం పడితే నడవడానికి వీలు లేని పరిస్థితిలో కాలనీ ఉన్నదన్నారు. 2008లో సిపిఐ పోరాట ఫలితంగా ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. చాలామంది పేదలు ఇల్లు నిర్మించుకొని అక్కడ నివసిస్తున్నారని వారికి విద్యుత్, మంచినీటి వసతి కల్పించి రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కూడా లేనిపక్షంలో కాలనీవాసులను కూడగట్టి ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో సరళ దేవి నగర్ వాసులు రమణయ్య, మరియమ్మ, నారాయణమ్మ, సావిత్రమ్మ, దర్శనం రవణమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హనుమంతరావు మృతి

అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : పారిశ్రామికవేత్త హనుమాన్ స్టోన్ క్రషర్ యజమాని దేవరపు హనుమంతరావు(71) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి హనుమంతురావు తన ద్విచక్ర వాహనానికి పెట్రోల్ పట్టించుకుని సమీపంలో ఉన్న ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డుపై ఎదురుగా వస్తున్న గేదెలు తగిలి రోడ్డుపై పడిపోయాడు. 108 వాహనంలో వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు కలరు. బుధవారం సాయంత్రం హనుమంతరావు పార్థివదేహాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సందర్శించి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్ర నరసింహ రెడ్డి తో పాటు టిడిపి నాయకులు బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని కన్నీటితో వీడ్కోలు పలికారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసిలు బొల్లా మహాలక్ష్మి, మోర బోయిన హుస్సేన్ యాదవ్, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ ఆమీరు బాబు, మన్నం రమణయ్య, పచ్చవ చిన పేరయ్య, యారవ ప్రసాద్ రెడ్డి, షేక్ షంషూర్, ఇరి కోటి రెడ్డి, గళ్ళ చెన్నయ్య, బిల్డర్ పూవాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, తిరివీధి జనార్దన్ మేడబలిమి వెంకట్రావు, కోటపాటి నరసింహారావు, దేవరపు మాల్యాద్రి, కౌలూరి కాజారాంతుల్ల తదితరులు హనుమంతరావు పార్థివ దేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపము వ్యక్తం చేశారు.

అపార్, ఎఫ్ఎ-1 మార్కులు నమోదు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో అపార్ (ఆటోమెటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ), ఎఫ్ఎ-1 మార్కుల నమోదు వేగవంతం చెయ్యాలని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య కోరారు. మండలంలోని తూర్పుగంగవరం, నాగంబొట్ల పాలెంలతో పాటు పలు పాఠశాలలో అపార్, ఎస్ఏ- 1 మార్కుల నమోదుపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసారు. నమోదుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఎంఆర్సీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి నమోదుపై ఉన్న సందేహాలను వివరించి అపార్ వేగవంతం చేసారు.

విద్యార్థులకు అపార్ ఐడీలు రూపొందించాలి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని పాఠశాల విద్యార్థులందరినీ(అపార్)ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీలో నమోదుచేయాలని ఎంఈఓ శ్రీ బి.మాల్యాద్రి తెలిపారు. బుధవారం స్థానిక వాసవి,ఆల్ఫా,చైతన్య,కృష్ణవేణి,శ్రీనివాస తదితర ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలను ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల సౌకర్యాలు, సంఖ్య తరగతుల నిర్వహణను పరిశీలించారు. అన్ని పాఠశాలలు తప్పనిసరిగా విద్యార్థులందరికీ అపార్ ఐడీ క్రియేట్ చేయాలని, సిసిఈ మార్పులను ఆన్లైన్లో నమోదుచేయాలని, ఈ ప్రక్రియలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు మండల సమన్వయకర్త పద్మావతి మరియు సిఆర్పీలు పాల్గొన్నారు.

భూములు పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమర వీరాయపాలెం గ్రామ రైతులు గ్రామ సర్వే నెంబరు 8లో ఉన్న భూములు అన్యాక్రాంతం అయినట్లు మంగళవారం మండల తహసీల్దార్కు ఎస్సీ బీసీ రైతులు అర్జీని అందజేశారు. ఈ అర్జీపై స్పందించిన మండల తహసీల్దార్ గద్దల రజనీకుమారి బుధవారం ఆక్రమ దారులలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. సర్వే నెంబరు 8లో ఎన్ని ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని గుర్తించారు. ఆక్రమణదారులతో ఫోన్లో మాట్లాడి మీకు ఉన్న ఆధారాలతో కార్యాలయానికి రావాలని ఆదేశించారు. అలాగే మునీశ్వర గుడిని పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించకూడదని సూచించారు. ఆక్రమదారులకు నోటీసులు పంపించినట్లు ఆమె తెలిపారు. కంచె ఏర్పాటు చేసిన భూమి కాపలాదారులతో పిలిపించి వారితో వివరాలు సేకరించారు. వీరి వెంట ఆర్ఐ నాగరాజు సర్వేరు ఉన్నారు.

శనగ రైతులకు సబ్సిడీపై విత్తనాలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వరి కంది మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ రైతులను కోరారు. మంగళవారం బుధవారం మండలంలోని గుడిపాటి పల్లి, పందువ నాగులవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కంది మినిమము పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులు పంటపై దృష్టి సారించాలని పంటకు వచ్చే తెగుళ్ళకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కంది పంటలో వేరు తెగులు రాకుండా వేప నూనె, వెటబుల్ సల్ఫర్ పిచికారి చేయాలని ప్రో ప్రవేట్, ఒమేట్ మందులను వాడాలని సూచించారు, మినుము పంటలో 15 నుంచి 20 రోజుల్లోపు కలుపు నివారణ చేయాలని వరిలో ఆకుపచ్చ తెగులు నివారణకు క్లోరోపైరిఫాస్ రెండు మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని శనగ పంట రైతులకు 25 శాతం సబ్సిడీతో క్వింటా 9400 కాగా సబ్సిడీ 2350, పోను మిగిన7050 చెల్లించి విత్తనాలు పొందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి అంజలి బాయ్, పశువైద్యాధికారి హనుమాన్ సాహెబ్, ఏటీఎం సత్యప్రసాద్ వివిఏలు రైతులు పాల్గొన్నారు.

సమస్యలపై ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలో ప్రధాన సమస్యలైన త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ప్రతిసారి పరిష్కారానికి నోచుకోవడం లేదని ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా చేకూరపాడు సర్పంచ్ సి హెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ గతనాలుగు సంవత్సరాలనుండి గ్రామ త్రాగునీరు అవసరాలు తీర్చేందుకు ప్రతిమండల సమావేశంలో ఒంగోలు మండలం త్రోవగుంట నుండి రావాల్సిన వాటాను పైపులైను ద్వార ఇవ్వవలసి ఉంది పరిష్కరించాలని కోరుచున్నప్పటికి అధికారులు ప్రతిసారి కంటితుడుపు చర్య లేతప్ప పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తంచేసారు దాంతో త్రాగునీటికి ఇక్కట్లు తప్పలేదన్నారు వచ్చేసమావేశం నాటికైన పరిష్కరించాలని కోరారు అదేవిదంగా ఒమ్మెవరం సర్పంచ్ పొలపర్తి బాలకోటి మాట్లాడుతూ గ్రామంలో గుండ్లకమ్మ నుండి పైపులైను సక్రమంగా పనిచేయక ఒవర్ హెడ్ ట్యాంకుకు నీళ్ళుఎక్కక త్రాగునీరు కష్టాలు తప్పడం లేదన్నారు. కనీసం ఆర్ ఓ ప్లాంట్ కూడ పనిచేయడం లేదన్నారు అదేవిదంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తీగలు క్రిందకు వ్రేలాడంతో పాటు స్తంబాలు శిదిలావస్థకు చేరాయని ప్రతిసమావేశంలో సభదృష్టికి తీసుకువచ్చిన పరిష్కారానికి నోచుకోక ప్రమాదభరితంగా మారిందని పలువురు ప్రజాప్రతినిదులు ధ్వజమెత్తారు. కనపర్తిలో వీది వీధిన సమస్య తీవ్రంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖాధికారి వెంకట్రావు మాట్లాడుతూ రైతులు వేసిన పంటను ఇక్రాపు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు అదేవిదంగా కౌలురైతులు కూడా ఇక్రాప్ చేసుకోవాలన్నారు. తద్వార విపత్తులవలన పంట నష్టపోయిన నేరుగా వారికే నష్టపరిహారం అందుతుందన్నారు హౌసింగ్ ఇన్ చార్జి ఏఇ రాజేష్ మాట్లాడుతూ 2014 -2019 మధ్యకాలంలో హౌసింగ్ సంబందించి పెండింగ్ బిల్లులు ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిదంగా వివిదశాఖల వారీగా సమీక్షనిర్వహించారు. ఎంపిపి నలమలపు అంజమ్మ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతో వ్యవహరించి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి మండలఅభివృద్దికి కృషిచేయాలన్నారు ప్రజాప్రతినిదులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు ఎంపిడిఓ వై మహాలక్ష్మి మాట్లాడుతూ పండ్లతోటలు మండలంలో కేవలం పది ఎకరాలు ఉండటమేమిటని ప్రశ్నించారు. అదేవిదంగా పొలం పిలుస్తుంది కార్యక్రమాలు రైతులకు అవగాహన కల్పించి పండ్లతోటల పెంపకానికి కనీసం గ్రామానికి ఒక ఎకరం చొప్పున వేసేవిదంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా మండలంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు.

మంచినీటి ట్యాంకు ప్రారంభం

విశాలాంధ్ర - పెద్దారవీడు : కలనూతల గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడుతున్న విషయం ఎస్సీ కాలనీ పెద్దలు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ దృష్టికి తీసుకొనిరాగా సొసైటీ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ త్రాగునీటి బోర్ను ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ కట్టించడం జరిగింది. ఈ సురక్షిత మంచినీటి బోర్ వేయుట కొరకు సహకరించిన విదేశీ దాత అమెరికా దేశం నుంచి విచ్చేసిన స్కాట్ కామ్ పెన్ మరియు పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ జాన్ సుందరమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ అనంతరం కలనూతల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గా మార్కాపురం, డాక్టర్ జి నారాయణ రావు సివిల్ అసిస్టెంట్ సర్జన్ హైదరాబాద్ నుంచి విచ్చేసి 110 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి రోగులందరికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాబర్ట్ ఎ జోసఫ్ హైదరాబాద్, జె.ఎల్ యమ్ సొసైటీ ట్రెజరర్ శ్రీమతి.సునీతా రూత్ బెన్ని, కో ఆర్డినేటర్ యమ్ యస్ విజయ్ కుమార్, సూపర్వైజర్లు సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, భూతపాటి సాల్మన్, తిమ్మిరి బాసుచందర్, మాచర్ల కొటేశ్వరావు, కాలనీ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, చిలక పోలయ్య, కటికల సామేలు, యద్దనపూడి అంబ్రోస్, కటికల దావీదు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు వేగవంతం చెయ్యాలని ఎంపీడీఓ సుందర రామయ్య అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ కార్యాయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో రైతులకు అవసరమైన పనుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఫార్మ్ పాండ్స్, గ్రామాలలో నివాసాల వద్ద ఇంకుడు కుంటలు వంటి పనుల కేటాయించి వేగవంతం చెయ్యాలని కోరారు. ఏపీఓ మురళి, ఈసీ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

25శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : రబీలో సాగు చేసేందుకు ప్రభుత్వం 25శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు అందజేయనున్నట్లు వ్యవసాయాధికారి ప్రసాద రావు తెలిపారు. ఎకరానికి గరిష్టంగా 14 కేజీలు ఐదు ఎకరాల వరకు విత్తనాలు అందజేయనున్నట్లు చెప్పారు. జె. జె 11 రకం క్వింటాళ్లు పూర్తి ధర రూ. 9400 కాగా, రాయితీ 2350 పోను రైతు వాటా రూ. 7050 40 కేజీలు అయితే రూ. 2820 చెల్లించాలని చెప్పారు. కాగ్ - 2 రకం క్వింటాళ్లు పూర్తి ధర రూ. 12,100 కాగా రాయితీ పోను రూ.3025 పోను, రైతు వాటా రూ.9075, 40 కేజీలు అయితే రూ. 3630 చెల్లించాలని చెప్పారు. కార్యక్రమంలో వీఏఏ అజ్మీర్ సుమ్మ సుల్తానా పాల్గొన్నారు.

పంటల బీమా రైతుకు ప్రయోజనం

వ్యవసాయాధికారి సుధాకర్

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ లో అమలు చేస్తున్న పథకాలు మరియు పంటల భీమా పథకం గురుంచి రైతులకు వివరిస్తూ రబీ సీజన్ 2024 లో ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద శనగ, మినుము, వరి, ఎండుమిరప ఇన్సూరెన్సు క్రింద కవర్ అవుతాయని ప్రతి రైతు పంటలకు భీమా చేయించుకోవాలని తెలియజేసినారు. వరి పంటకు డిసెంబర్ 31 వరకు భీమా చెల్లించుకోవచ్చని రబీ పంట కాలం లో సాగు చేసే పంటలకు మాత్రమే ఇన్సూరెన్సు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా రబీలో వేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేయించు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం ఎప్పుడో...

- ప్రశ్నించిన కౌన్సిలర్ తిరుపతమ్మ

విశాలాంధ్ర - అద్దంకి : గడచిన మూడు నెలల నుంచి కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానాలను ఆమోదిస్తున్నాము గాని, ఇంతవరకు అభివృద్ధి పనులు ఎందుకు మొదలు పెట్టడం లేదని నాలుగవ వార్డు కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ కమిషనర్ రవీంద్రను ప్రశ్నించారు. అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ ఎల్, ఎస్తేరమ్మ అధ్యక్షతన బుధవారం స్థానిక కౌన్సిల్ సమావేశపు హాలు నందు జరిగింది. సమావేశంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ తిరుపతమ్మ మాట్లాడుతూ మూడు నెలల నుంచి వరుసగా కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి తీర్మానాలను ఆమోదిస్తున్నాము గాని అభివృద్ధి పనులు చేపట్టడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపాలిటీలో కోటి రూపాయలు నిధులు ఉన్నాయని ప్రణాళికాబద్ధంగా వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కుక్కల బెడద నుంచి పట్టణ ప్రజలను రక్షించాలని కౌన్సిల్ సభ్యులు ముక్తకంఠంతో కమిషనరును కోరారు. కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ కుక్కల పునరుత్పత్తి లేకుండా త్వరలో కుక్కలకు వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపారు. పట్టణంలో కొత్తగా విద్యుత్ పోల్స్ వేసి లైట్లు బిగించకపోవడంతో రాత్రుల సమయాల్లో పాఠశాలల విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లైట్లు వేయాలని కమిషనర్ను కౌన్సిలర్లు కోరారు. పలు వార్డులలోపారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రధానంగా మురుగు కాలువలలో బ్లీచింగ్ చల్లకపోవడం వలన దోమలు ఉత్పత్తి ఎక్కువై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని శానిటేషన్ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ కౌన్సిలర్లు కోరారు. గత ప్రభుత్వంలో టీడీపీ చెందిన కౌన్సిలర్ల వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టలేదని ఇప్పుడు అధికారంలో ఉన్నా కూడా తమ వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని తేదేపా కౌన్సిలర్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి వైసీపీ కమిషనర్లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కూడా పట్టణంలో పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు వాదు లాడుకున్నారు. దీంతో కమిషనర్ రవీంద్ర జోక్యం చేసుకొని అన్ని వార్డుల్లో పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. సమావేశంలో అద్దంకి అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరచిన 21 అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్పర్సన్ ఎల్, ఎస్తేరమ్మ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి, ఏఇ లోకేష్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభివృద్ధికి రోటరీ చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: పేద విద్యార్థుల అభివృద్ధికి రోటరీ చేయూత అభినందనీయమని మండల విద్యాధికారి వెంకటరామయ్య తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో బుధవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హైదరాబాద్ నార్త్ రోటరీ ఆర్థిక సహకారంతో సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు దూరప్రాంతాల నుండి వచ్చేవారికి సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యా లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు కోటా శ్రీనివాసరావుర, పాబోలు ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రశేఖరరావు, సదానందరెడ్డి, సుబ్బారెడ్డి, ఎన్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

శనగపంటలో విత్తన శుద్ధి తప్పనిసరి

విశాలాంధ్ర - అద్దంకి : శనగ పంటలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్ర పాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం కొటికలపూడి, కుంకు బాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ శనగలో సైకో డెర్మ విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని కేజీ విత్తనానికి మూడు గ్రాముల మందు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీ తులసి పాల్గొన్నారు.

పాముకాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చెరకుపల్లి : స్థానిక భాస్కర్ సినిమా హాలు వెనక ఉన్న హెూటల్లో రోజువారి కూలీ చేసుకునే కే అంకమ్మరావు (35) వ్యక్తి మంగళవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురయ్యాడు. హెూటల్లో పని చేసుకుంటూ పక్కనే ఉన్న బస్టాండ్‌లో నివాసం ఉంటున్న అతనిని రాత్రి సమయంలో పాము కరవడంతో చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం కొరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టీ అనిల్ కుమార్ తెలిపారు.

టపాసుల విక్రయ స్టాల్స్ ప్రారంభం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా టపాసులు అమ్మే దుకాణదారులు తమ తమ స్టాల్స్ ను బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఒకవైపు వర్షం కురవడంతో ప్రాంగణమంతా బురదమయంగా తయారయింది సుమారు 20 షాపులు వారు తాత్కాలికంగా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు. 31వ తేదీ ఒక రోజే గడువు ఉండటంతో వ్యాపారస్తులు బాణాసంచా దుకాణాలను సిద్ధం చేసుకున్నారు. పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల ఆదేశాల మేరకు పట్నంలో 19 షాపులు, రూరల్ లో పేటేరు గ్రామంలో మూడు షాపులు, కలిపి మొత్తం 22 షాపుల కు అనుమతిస్తూ రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో బుధ గురువారాల్లో బాణాసంచా దుకాణాలు స్టాల్స్ గా ఏర్పాటు చేసుకుని విక్రయాలు ప్రారంభించారు. గురువారం ఒక్కరోజే గడువు ఉండడంతో స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు సామాగ్రిని అమ్ముకునేందుకు సిద్ధమయ్యారు. బాణా సంచా దుకాణాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఒక్కొక్క స్టాల్ వద్ద అగ్నిమాపక శాఖ వారి ఆదేశాల మేరకు ఇసుక బస్తాలు, ఆక్సిజన్ సిలిండర్లు, వాటర్ డ్రమ్ములు, ఏర్పాటు చేశారు. మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, పట్టణ సీఐ మల్లికార్జునరావు, ఫైర్ స్టేషన్ అధికారి సాంబశివరావు పర్యవేక్షణలో విక్రయ దుకాణాలు వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అద్దంకి : వెలుగుల పండుగ దీపావళి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు,చెడు మీద మంచి,సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు,విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని ఆకాంక్షించారు.

కలెక్టర్‌ను కలిసిన వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం వెంకటేశ్వరరావు బుధవారం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకుని బుధవారం పట్టణంలో గల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ నందు రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మనమంతా సోదర భావం ఐక్యతతో మెలగాలంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలన్నారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆర్డిఓ రామలక్ష్మి.సూచించారు. రేపల్లె మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబ శివరావు, రేపల్లె మండల ఎంపీడీవో శోభారాణి, ఈఓఆర్పిడి ప్రసాద్, ఎంఈఓలు సురేష్, రత్న శ్రీధర్, ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

6వ తేదీలోపు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎన్నికలకు సంబంధించి 2025 ఫిబ్రవరిలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫామ్ 18 పూర్తి చేసి నవంబర్ ఆరవ తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామ లక్ష్మి విజ్ఞప్తి చేశారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇంకా దరఖాస్తులు పెట్టుకొని గ్రాడ్యుయేట్లు ప్రొవిజనల్ సర్టిఫికేట్, ఓటర్ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, రెండు పాస్వర్డ్ ఫొటోస్, ఫారం 18 కి జత చేసి గజిటెడ్ అధికారి సంతకం చేయించి తహసీల్దార్ కార్యాలయంలో గాని, ఆర్డీవో కార్యాలయం గానీ నవంబర్ ఆరో తేదీలోగా అందజేయవలసిందిగా గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఆర్డీవో విజ్ఞప్తి చేశారు.

రైతులకు బీమాపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - పర్చూరు : రైతులు పంటల బీమాపై అవగాహన ఉండాలని బాపట్ల డీఆర్సి ఏడిఏ రత్నకుమారి తెలిపారు. ఇడుపులపాడు వ్యవసాయాధికారి వేణుగోపాల్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల భీమా యోజన క్రింద క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నారని తెలిపారు. మొత్తం 7 పంటలకు ఇన్సూరెన్స్ అమలవుతుందని తెలిపారు. పంట రుణాలు తీసుకున్నవారికి బ్యాంకు వారు ఇన్సూరెన్స్ ఆటోమేటిక్ గా కట్ చేస్తారని, లోన్ తీసుకోని వారు మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్స్‌లో కట్టవచ్చునని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహన రావు మాట్లాడుతూ శనగ పంటలోని రకాలు, తెగుళ్లు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి, రైతులు, గ్రామ వ్యవసాయ సయకులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వెల్జన్ ప్రాజెక్ట్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోని ఏడుగురు విద్యార్థినిలకు బుధవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. రోటరీ మహిళా సాధికారత ప్రోగ్రాంలో భాగంగా బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్ళు అందజేసినట్లు రోటరీ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు, పట్టం రాజు శ్రీరామ చంద్రమూర్తి, ఎంఈఓ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై శనగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు శనగ పంట సాగు చేయుటకు 25 శాతం రాయితీతో శనగ విత్తనాలు పంపిణీకి రైతు సేవ కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారాయణ తెలిపారు. మండలంలోని అనంతవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో నిర్వహించారు. రైతులకు సబ్సిడీ ధరకు శనగ విత్తనాలను జేజి -11 శనగ విత్తనాల ధర 9400 ఉండగా 25 శాతం సబ్సిడీ మినహాయింపు తో 7050 కు, కేవి కే - శనగ విత్తనాలు ధర రూ.12000 ఉండగా సబ్సిడీ పై రూ.9050 అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2024-2025 సంవత్సరానికి పత్తికి కనీస మద్దతు ధర రూ.7521 చొప్పున కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు పత్తిని కొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ వారు పాల్గొని పశువుల టీకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ మధుప్రియ ఏ హెచ్ ఏ యేసు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ పునాది

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : జాతి ఐక్యతకు పునాదులు వేసిన గొప్ప నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకుని బుధవారం స్థానిక బాపట్ల పట్టణంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తి బాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ప్రదర్శన సాగింది. అనంతరం జాతి ఐక్యతపై విద్యార్థులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మన మంతా సోదర భావం ఐక్యతతో మెల గాలంటూ విద్యార్థులు చెయ్యి చెయ్యి పట్టుకుని మానవహారం నిర్వహించా రు. ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షో భంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల ఆర్ డి ఓ పి. గ్లోరి యా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డీఈవో పురుషోత్తంని కలసిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా నూతన విద్యా శాఖాధికారి ఎస్. పురుషోత్తంని ఎస్టీయూ జిల్లా శాఖ తరపున సభ్యులు,జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్‌రావులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. డీఈవోతో మాట్లాడుతూ ఏ.పి.ఏ.ఏ. ఆర్ చేయడం విష యంలో ప్రధానోపాధ్యాయులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు. డీఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో ఎస్టీయూకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో నిలుపడంలో ఎస్టీయూ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుడివాడ అమ ర్నాథ్,బి. వెంకటేశ్వర్లు, ఎన్ బి.సుభాని, పి వి.నాగరాజు, గవిని శ్రీనివాస్, ఉదయ్ శంకర్, పీలా శివాంజనేయులు, గుదారంకయ్య, టి.శివ య్య, బి.లక్ష్మీనారాయణ, కె చంద్రయ్య, సి హెచ్.శ్రీనివాసరావు , ఎ వి నారాయణ మూర్తి డీఈవో ను కలిసిన వారిలో ఉన్నారు.

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలి

ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్ర యాలు చేయాలని నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ సూచించారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధ వారం నగరం ఎక్సైజ్ కార్యాలయంలో నిజాంప ట్నం, నగరం, చెరుకుపల్లి మండలాల పరిధిలోని నూతన మద్యం దుకాణాల యజమానులతో ఎక్సైస్ సీఐ శ్రీరామ్ ప్రసాద్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలలో మద్యం శాఖకు సంబంధించి మద్యం బాటిల్ పై ముద్రించిన గరిష్ట చిల్లర ధరకే అమ్మాలని, ఎమ్మార్పీ ధరలను ఉల్లంఘించినట్లయితే మొదటి తప్పిదంగా రూ. 5 లక్షల రూపాయల జరిమానా విధిస్తామని రెండవసారి ఉల్లంఘించినట్లయితే షాపు రద్దుచేయడం జరుగుతుందని చెప్పారు. దుకాణాల యాజమానులు అందరూ తమ షాపుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని లూజుగా మద్యం విక్రయించారాదని, ఎటువంటి అనధికార మద్యాన్ని విక్రయించరాదని చెప్పారు. నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా ఎన్డీపీఎల్, గంజాయి, నాటుసారా, అనధికార మద్యం దుకాణాలు అదేవిధంగా కల్తీ కల్లు గాని ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్ తా దివస్ ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం దేవాంగపురి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న భట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రీయ ఏక్ తా దివస్ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. భారత దేశ మొదటి హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31వ తేదీని రాష్ట్రీయ ఏక్ తా దివస్‌గా ప్రకటించింది. ఈ ర్యాలీని చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి టి చంద్ర శేఖర్ నాయుడు జండా ఊపి ప్రారంభించారు. చీరాల మండల తహశీల్దార్ కె గోపీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ సుబ్రమణ్యం, ఈఓపీఆర్ అండ్ ఆర్ డీ రామకృష్ణ, ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

స్మృతివనంలో అంబేద్కర్ పేరును పెట్టండి

విశాలాంధ్ర - చీరాల : విజయవాడ అంబేద్కర్ స్మృతివనం వద్ద పేరు తొలగించడం సరైన పద్ధతి కాదని,ప్రభుత్వం తక్షణమే పేరును తిరిగి పెట్టాలని అంబేద్కర్ ఆర్మీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మార్పు దీనరాజు అన్నారు.భారత దేశ భవిష్యత్తుకు రాజ్యాంగాన్ని అందించిన మహనీయుని విగ్రహం వద్ద ఆయన పేరు లేకుండా చెయ్యడం అగ్రవర్ణ పైశాచికత్వాన్ని నిదర్శనం అని అధికారులు స్పందించి తక్షణమే అంబేద్కర్ పేరు ఏర్పాటు చెయ్యాలన్నారు.

ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర-కొల్లూరు : ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు కొల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కొల్లూరు మండల పరిషత్తు కార్యాలయం వద్ద ప్రభు త్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి స్థానిక పోలీసు స్టేషన్ వద్ద మానవ హారం ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీడీఓ నరసింహారావు, పంచాయతీ ఈఓ బి. మల్లిఖార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రెజరీలో నగదు జమ చేయలేదని ఫిర్యాదు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని కొత్తపాలెం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శి బండి ఇందిరా రాణి ఇంటి పన్నులు వసూలు చేసి ఆ నిధులను ట్రెజరీలో జమ చేయకుండా దుర్వినియోగ పరచి స్వంత అవసరాలకు వాడుకున్నారని, శానిటైజేషన్ పనులలో బిల్లులు లేకుండా బ్లీచింగ్ పౌడర్ కొను గోలు చేశారని ఆరోపిస్తూ గ్రామ నివాసులు చీరాల ఎంపీడీఓ పి శివ సుబ్రమణ్యంకు వినతి పత్రం సమ ర్పించారు. బి.శివ ప్రసాద రెడ్డి, వీరారెడ్డి, వెంకా రెడ్డి, పోలిరెడ్డి, ఏడుకొండలురెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కొండపి : దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రతి ఇంట ఆనంద కాంతులు విరాజిల్లాలని మండల కోఆప్షన్ మెంబర్ ఎస్కే బాబురావు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు చెడు మీద మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఆటోవాలాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-కొండపి : వాణిజ్య సముదాయాల ముందు ఆటోలు ద్విచక్ర వాహనాలు రోడ్డులో అడ్డుగా నిలిపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో బుధవారం ఎస్సై ప్రేమ్ కుమార్ వాణిజ్య సముదాయాల నిర్వాహకులు, ఆటోవాలాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పి .అంకారావు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు

విశాలాంధ్ర-పీసీపల్లి : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సీసీ కెమెరాలతో నేరాలను కట్టడి చేయవచ్చని పీసిపల్లి ఎస్ఐ జి కోటయ్య అన్నారు. బుధవారం మండలంలోని పెదఇర్లపాడు గ్రామంలో ప్రధాన రహదారిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణ శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ చేస్తాం: ఎంపీడీవో

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒకటవ తేదీ నాడు నూరు శాతం పెన్షన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం అర్హులైన పెన్షన్దారులు అందిస్తామని అన్నారు. మండలంలోని 6341 పెన్షన్ దారులు ఉన్నారని రెండు కోట్ల 87 లక్షల పదమూడువేల రూపాయలు నగదును అందించడం జరుగుతుందని తెలిపారు.

అక్కపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని అక్కపల్లి, పీవీపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖాధికారి డి. శ్వేత మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షానికి మిరప కాపులో ఉండి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టి ఎగదోయాలని, నేల అదును వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు రామేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణ భూములపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మంగమూరు అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక ఆక్రమణలు నివారించాలని అలాగే పాపాయికుంటలోని ఒక ఎకరా 80 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని మంగమూరు టీడీపీ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు మాజీ మండల టిడిపి అధ్యక్షులు నల్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే గోపికృష్ణ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొండ సింగురాజు కందుల రామారావు బుధవారం జరిగిన రీ సర్వే రెవెన్యూ గ్రామసభలో తహాసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. దీనిపైవెంటనే వారిపై తగుచర్య తీసుకోవాలని కోరారు. విచారించి తగుచర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

శానిటేషన్ పనులు వేగవంతం చేయాలి

ఎంపీడీవో ప్రభాకర్ శర్మ

విశాలాంధ్ర-పీసీపల్లి : పిసిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అంటువ్యాధులు వ్యాపించకుండా శానిటేషన్ వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రభాకర్ శర్మ అన్నారు. బుధవారం మారెళ్ళ గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేపట్టటం జరిగిందన్నారు వ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలలో చెత్తా చెదారం గుంతలలో రోడ్లపై నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా అన్ని ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. పరిశుభ్రతపై దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండాపాత టొట్టెలు, టైర్లు, డబ్బాలలో నీరు నిలవకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ శర్మ అధికారులు మారెళ్ళ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక ఎస్టీ కాలని లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం సేవా సంకల్పం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ ఎన్నారై పాతూరి సంపత్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థంగా వందమంది పేద మహిళలకు మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శ నగల వెంకటరమణ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి సెక్రెటరీ చివుకుల రాంగోపాల్ ట్రస్ట్ గౌరవాధ్యక్షురాలు షేక్ హసీనా బేగం,ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు ట్రస్ట్ సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు వేమా కవిత, శీలం మల్లారెడ్డి ఎస్ శ్రీనివాసరావు కే ఆంజనేయులు, తన్నీరు నాగేశ్వరరావు పాఠశాల హెచ్ఎం సునీత అట్లూరి అశోక్ మందపాటి ఎలమంద తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'ఆనం'కు సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల: ఒంగోలు లో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్లో ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీ సభకి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రిగా తొలిసారి ఒంగోలుకి వచ్చిన ఆనం నారాయణరెడ్డిని యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు , మరియు దోర్నాల బీజేపీ మండల అధ్యక్షులు గండి వీరా రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువతో సన్మానించారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పేరు బొట్లపాలెంలో గ్రామములో కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. గ్రామా నికి చెందిన కల్పన (25) గ్రామానికి చెందిన అన్నం పాపారావు ఇచ్చి వివాహం తెలిపారు. ఒక బాబు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు గత రెండు రోజుల క్రితం భార్య భర్తల మధ్య గొడవలు జరగడంతో కల్పన పుట్టింటికి వెళ్లి బుధవారం భర్త గ్రామమైన పేరు గుట్లపాలెం గ్రామానికి వెళ్ళింది ఏమైందో ఏమో ఉదయం కల్పన తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లి మేరి బిరియాతో కురిచేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. పిల్లలు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ అనాధలుగా మారారు.

వరి,మిరప పంటల రైతులు బీమా చెల్లించాలి

విశాలాంధ్ర-కొండపి : మండలంలో వరి మిరప పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పంట బీమా చెల్లించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి విజయ్ కుమార్ రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెట్లూరు మూగచింతల గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారి క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి కంది పంటను పరిశీలించారు. అదేవిధంగా మిరప వరి పంట సాగు రైతులు తప్పనిసరిగా పంటల భీమా కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఐ పద్మ , పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

విశాలాంధ్ర-టంగుటూరు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి వల్లూరు 16వ నంబర్ జాతీయ రహదారి బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఓ యువకుడ్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల ప్రకారం ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని అతడిని అంబులెన్స్ లో తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.అయితే మృతుని వివరాలు తెలియాల్సి ఉందని టంగుటూరు పోలీసులు తెలి పారు. మృతుని వయసు సుమారు 25 నుండి 30 సంవ త్సరాల వరకు ఉంటుందని ఆ వ్యక్తి ఆచూకీ తెలిసిన యెడల పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

ఇద్దరు వ్యక్తుల అరెస్టు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పేరుతో నకిలీ స్టిక్కర్లు వేసుకుని ఏపీ ఎపి 07 డిఎస్ 8322 అనే నంబర్తో ఉన్న కారులో తిరుగుతున్న గుంటూరుకు చెందిన అభినయ్, సల్మాన్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు పట్టణ సీఐ మల్లికార్జునరావు బుధవారం రాత్రి తెలిపారు. ఈనెల 28వ తేదీన కారులో ఇరువురి వ్యక్తులు రేపల్లె ప్రాంతంలో ఎమ్మెల్యే స్టిక్కర్తో తిరుగుతూ ఉండగా ఎమ్మెల్యే కార్యాలయ సహాయకులు, న్యాయవాది వై ధర్మతేజ కారు ఆపి అందులో వారిని ప్రశ్నించగా దుర్భాషలాడినట్లు ధర్మతేజ రేపల్లె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దీంతో బుధవారం ఇరువురు వ్యక్తులను అదుపులో తీసుకుని అరెస్ట్ చేసామన్నారు. స్టిక్కర్లు కారును స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు హాజరపరుస్తున్నట్లు సీఐ తెలిపారు.

బదిలీ ఉద్యోగుల వీడ్కోల సమావేశం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలంలోని మండల సమాఖ్య ఆవరణలో బదిలీ అయిన ఉద్యోగుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బదిలీ అయిన ఉద్యోగులు వెలుగు ఏపీఎం జి పెద్ద సుబ్బారావు, సీసీలు వై సుబ్బారావు, ఏం బుజ్జి, కోట అనురాధలను ఘనంగా సన్మానించారు. ఎస్ శ్రీను, ఎస్ వేణు, కె కవిత, స్త్రీనిధి మేనేజర్ కామేశ్వరి, ఓబిలు, సిబ్బంది, వివోఏలు పాల్గొన్నారు.

తెల్లకార్డుదారులకు మాత్రమే దీపం పథకం

విశాలాంధ్ర-కొండపి : ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు అందిస్తున్న ఉచిత దీపం పథకానికి రైస్ కార్డు ఉన్నవారు అర్హులని మండల తాసిల్దార్ మురళి తెలిపారు. స్థానిక హెచ్పి సాయిరాం గ్యాస్ ఏజెన్సీలో దీపం పథకం వివరాలకు సంబంధించి బుధవారం తహసీల్దార్ మురళి తనిఖీ చేశారు. దీపం పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లు ఏ మేరకు నిర్వహిస్తున్నారనే విషయమై తహసీల్దార్ నిర్వాహలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంట వీఆర్వో సుశీల తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK SALEEMUN (Old Name), W/o. SHAIK KALESHA, Resident of Door No: 10-66/1, Nadimullaipalem, Chandole Vil. & Post, Pittalavanipalem Mandal, Bapatla District - 522311, Andhra Pradesh. I have changed my name from SHAIK SALEEMUN (Old Name), W/o. SHAIK KALESHA to KHALIFATUNNISA W/o SHAIK KALESHA (New Name). Hereafter my name is known as KHALIFATUNNISA W/o SHAIK KALESHA (New Name).

CHANGE OF SURNAME

I, MALLIPADDI GOPICHAND (Old Name), S/o. Mallipeddi Purnachandra Rao, Resident of Door No:1-36, Pedalanka Village, Bhattiprolu Mandal, Bapatla District - 522257, Andhra Pradesh. I have changed my surname as MALLIPEDDI GOPICHAND (New Name) S/o. Mallipeddi Purnachandra Rao. Hereafter my surname is known as MALLIPEDDI GOPICHAND (New Name) S/o. Mallipeddi Purnachandra Rao.

CHANGE OF SURNAME

I, POORNACHANDRA RAO MALLIPADDI (Old Name), S/o. (Late) Mallipeddi Radha Krishnaiah, Resident of Door No:1-36, Pedalanka Village, Bhattiprolu Mandal, Bapatla District - 522257, Andhra Pradesh. I have changed my surname as Mallipeddi Purnachandra Rao (New Name) S/o. (Late) Mallipeddi Radha Krishnaiah. Hereafter my surname is known as MALLIPEDDI PURNACHANDRA RAO (New Name) S/o. (Late) Mallipeddi Radha Krishnaiah.

CHANGE OF SURNAME

I, VIJAYALAXMI MALLIPADDI (Old Name), W/o. Mallipeddi Purnachandra Rao, Resident of Door No:1-36, Pedalanka Village, Bhattiprolu Mandal, Bapatla District - 522257, Andhra Pradesh. I have changed my surname as MALLIPEDDI VIJAYALAKSHMI (New Name) W/o. Mallipeddi Purnachandra Rao. Hereafter my surname is known as MALLIPEDDI VIJAYALAKSHMI (New Name) W/o. Mallipeddi Purnachandra Rao.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 31 । అక్టోబర్ । 2024

గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

ఎంపీపీ యల్లమాటి మోహనరావు

విశాలాంధ్ర - వేమూరు : గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం కోసం అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎంపీపీ యల్లమాటి మోహనరావు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహన్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు సమావేశంలో విశదీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని, గ్రామ పంచాయతీలో సత్వరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ,ఎంపీడీవో శ్రీమన్నా రాయణ, తహసీల్దార్ సుశీల, ఎంఈఓ లు వెంకటేశ్వరరావు,, రోజ్బ్యాండ్, ఏవో సునీత, ఇ ఓ ఆర్ డి శేఖర్, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చెరుకుపల్లి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆటల పోటీలు జిల్లాస్థాయిలో సిరిపురం పాఠశాలలో నిర్వ హించినట్లు చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరు లక్ష్మీనారాయణ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. అండర్-14 విభాగంలో జరిగిన బాలికల హైజంప్ లాంగ్ జంప్‌పోటీల్లో తుమ్మ ఉమా హర్షిత,దీపక్ జిల్లాస్థాయిలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు బాలుర విభాగంలో అండర్-14 లో లాంగ్ జంప్ నందు తృతీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించా రు. త్వరలో ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొని పాఠశాలకు మంచి పేరు గుర్తింపు తీసుకువస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి శ్రీనివాసరావుని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -బాపట్ల : బాపట్ల జిల్లా ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు కలెక్టర్ జె. వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పర్వదినం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సుఖ సంతోషాలు, సౌభాగ్యాలు, సంపదలు తీసుకురావాలని, అందరి జీవితాల్లో ఆనందాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి

ఎస్పీ తుషార్‌డూడీ

విశాలాంధ్ర -బాపట్ల : చీకట్లు పారద్రోలి కాంతులు నింపాలని ఎస్పీ తుషార్ డూడీ ఆకాంక్షించారు. సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపు కోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రాలకు

మంచినీటి సరఫరా ,మరుగుదొడ్ల ఏర్పాటు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని 29 అంగన్వాడీ కేంద్రాలకు మంచినీటి సరఫరా చేయుటకు ఏడు అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు కాబడ్డాయని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి అంచనా విలువ రూ. 36 వేలతో మంచి నీటి వసతికి అంచనా విలువ రూ.15 వేలతో ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. త్వరలో మంజూరు కాబడిన పనులను మొదలుపెట్టి పూర్తి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వర్షంతో రోడ్లన్నీ జలమయం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని బుధవారం మధ్యాహ్నం కురిసిన కుండ పోత వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం లోనికి వర్షపు నీరు చేరింది. గంటసేపు కురిసిన ఈ అకాల వర్షానికి రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలు, వాహనదారులు ఈ అకాల వర్షంతో పూర్తిగా తడిసి పోయారు. రోడ్లన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. లోతట్టు కాలనీలలో ఉంటున్న గృహ యజమానుల ఇళ్లల్లోకి వర్షం నీరు చేరిందని వారు వాపోతు న్నారు. ఆకాశం మేఘావృతమై కొద్దిసేపటికి వర్షం కుండపోతగా కురవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. దీపావళి పండుగ సంద ర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మందు గుండు సామాగ్రి విక్రయ దుకాణాలు వర్షం కారణంగా తడిసిపోయాయి దీనివలన సదరు విక్రయదారులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం ఈ విధంగా కురిస్తే మందు గుండు సామాగ్రి విక్రయాలు జర గటం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఆయా షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

చైర్‌పర్సన్ కట్ట మంగ

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు రూ.5.83 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టమంగ తెలిపారు. బుధ వారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమా వేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 35 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమో దించారు. గత కౌన్సిల్లో ఆమోదించిన టెండర్లను రద్దు చేశారు. కొత్తగా అభివృద్ధి పనులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ డీఈఈ గా మాచర్ల పురపాలక సంఘం నుండి బదిలీపై రేపల్లె మున్సిపాలిటీకి వచ్చిన ఓలేటి మధుసూదన్‌రావును కౌన్సిల్ సభ్యులకు పరిచ యం చేశారు. వార్డుల్లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు, సీసీరోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, వంటి పనులకు 15వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన నిధులు మాజీ ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ఎంపీ నిధుల నుండి మంజూరు చేసిన నిధులు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంజూరు చేసిన నిధులతో పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కౌన్సిల్ సభ్యులు సమావేశంలో ఆమోదించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవ స్థను 30 లక్షల రూపాయలతో పూడిక తీసేందుకు నిధులు మంజూరు చేస్తూ పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కౌన్సిల్ సమావే శంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ కే సాంబశివరావు, మేనేజర్ ఎన్ ఏవి శివప్రసాద్, డి ఈ ఈ మధుసూదన్ రావు, ఏఈలు శామ్యూల్, రోహిణి, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, రెవెన్యూ అధికారి రత్నాంజలి, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, కో -ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర -మార్టూరు : ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవ సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుక లను మార్టూరులోని మద్ది సత్య నారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సా యంత్రం ఘనంగా నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఎంఈఓ వస్రామ్ నాయక్, ప్రధానోపాధ్యా యురాలు రూత్ మెర్సీ జాయ్ పాఠశాల ఉపాధ్యా యులతో కలిసి వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ప్రధానోపాధ్యాయురాలు రూత్ మెర్సీ జాయ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజాం సంస్థానాన్ని హైదరాబాదులో విలీనం చేయడంతో పాటు 554 స్వదేశీ స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కిందని అందువలనే ఆయ నను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండి యాగా పిలుస్తారని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపా ధ్యాయులు పల్లె పోగు శేషగిరిరావు చట్టి శ్రీని వాసరావు, మిల్టన్ కోటేశ్వరరావు,రాధా, తుర్లపాటి శ్రీనివాసరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

విశాలాంధ్ర -మార్టూరు : రబీ సీజన్లో పంటల సాగు చేయు రైతులు పంటల భీమా ప్రీమియమును రైతులే చెల్లించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీ కిరణ్ కుమార్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం మండలంలోని జొన్న తాళి, ఇసుక దర్శి గ్రామాలలోని రైతులతో మాట్లాడారు. శనగ పంటకు గ్రామం యూనిట్ కాగా, వరి, జొన్న, మొక్కజొన్న,మినుము, పెసరకు, మండలం యూనిట్‌గా నిర్ణయించామన్నారు. రైతులు ఎకరా శనగ పంటకు రూ. 84 , వరికి రూ. 126 ,మొక్కజొన్నకు రూ. 105 ,మినుముకు రూ. 60 ,పెసరకు రూ. 36 చొప్పున ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ప్రీమియం చెల్లించటానికి గడువు డిసెంబర్ 15 ఆఖరి తేదీ కాగా వరికి మాత్రం డిసెంబర్ 31 తో గడువు ముగియనుందని ఆయన తెలిపారు. రైతులు రబీలో సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తీసుకునే రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియంను బ్యాంకులే చెల్లిస్తాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పశు సంవర్ధక అధికారి మహేష్ రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పోలీసులు క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. బాపట్ల పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, బాపట్ల పట్టణ సిఐ అహ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.